# బలి

ఆదిరాజు అమృతేశ్వరరావుగారు

ఆసంవత్సరంబొత్తిగా వర్షములులేవు. పంటలుపండలేదు. ప్రజలు తిండిలేక మాడిపోతున్నారు. ఇంతలోనే వేసంకాలంవచ్చింది. చెరువుల్లోను, నదుల్లోను నీరు యిగిరిపోయింది. చేపలు చచ్చి బయటపడుతున్నాయి. జనులు ఆకలికిఆగలేక చస్తున్నారు. ఎక్కడచూచినా పీనుగులే. ఎక్కడకువెళ్ళినా దుర్వాసనే. వెంటనే కలరా, మశూచి ప్రారంభించింది బ్రతికున్నవాళ్ళను చంపేందుకు. దేశమంతా నానాబీభత్సంగా వుంది. జనులంతా హడలిపోతున్నారు. ఆరోజుల్లో గణాచారులన్న, మతగురువులన్నా మహాసమ్మకము. మతగురువుచెప్పిందే మందు. ఆయనమాట శాసనం. రాజుకూడా ఆయనకు ఎదురుచెప్పటకు వీలులేదు. గణాచారులు కుక్కగొడుగులవలె బయలుదేరారు. చావగామిగిలిన యేటపోతులిన్నీ, యెనుబోతులిన్నీ చంపేందుకు. దేవాలయాల్లో ప్రార్థనలు, భజనలు చేస్తున్నారు. ముడుపులుకట్టారు. మొక్కులుమొక్కారు. జాతర్లుచేసారు. బలులిచ్చారు. ఎంతచేసినా, యేమిచేసినాతగ్గలేదు. ఒకరోజున ఒక పుకారుపుట్టింది. ఏమంటే రాత్రి పూజారికల్లో భగవంతుడు కనబడి రాజుగారి కెక్కువ యిష్టమైనవార్ని బలిస్తే దేశంలో శాంతియేర్పడుతుందని చెప్పాట్ట. జనంఅంతా గుంపులు గుంపులుగాపోగైయ్యారు. ఎక్కడచూచిన ఇదేమాట. రాజుగారికిష్టమైనదేంటో కనుక్కుందామని పదిమందినివెంటేసుకుని బయల్దేరాడు మతగురువు. వీరువెళ్లేసరికి రాజు యింట్లోలేడు. వేటకువెళ్ళాడు. కొడుకుని వళ్ళోపెట్టుకొని ఆడిస్తోందిరాణి. ఈయిద్దరిలో యెవరోఒకరు రాజుగారికిప్రియులని నిశ్చయించారు. రాణిదగ్గరకువెళ్ళి మీలో రాజుగారికెవరు యెక్కువ ప్రేమపాత్రులు అని అడిగారు. ఇద్దరము సమానులమే అని రాణిచెప్పింది. కొంతసేపాలోచించి కొడుకేరాణికంటె రాజుగారికిష్టుడని మతగురువు నిశ్చయించి ముద్దుకుర్రని లాక్కునివెళ్లాడు. పసుపుబట్టలుకట్టారు. వేపదండలువేసారు. ఊరంతాఊరేగించి బలిపీఠానికి తీసికువెళ్ళారు. ఇంతలోనే రాజుగారింటికవచ్చారు. రాణి యెదురుగావచ్చి "నేనా, బిడ్డా మీకెక్కువయిష్టులు?" అనిఅడిగి ఁ రాజు యిద్దరు సమానులేఅని చెప్పాడు. వెంటనే రాణి రివ్వునపరుగెత్తింది. రాజుకేదేమిటో తెలియక ఆశ్చర్యపడుతూ నిలబడ్డాడు. అక్కడ కుఱ్ఱవానిని బలిపీఠముమీదనిలిపారు. నిమీలిత నేత్రుడై జోడించిన చేతులతో నిలబడ్డాడు. పూజారి మంత్రోచ్చారణ చేస్తూ కత్తిని కుఱ్ఱవానిపైకి విసిరాడు. ఇంతలోనే "నేనే రాజుగారికి ప్రియమైనదాన్ని" అని కేక వేయుచు రివ్వునవచ్చి బలిపీఠాన్నున్నకుఱ్ఱవానిని క్రిందికిత్రోసి నిలబడింది ఒకవ్యక్తి. తలతెగి అవతలపడింది.. ఆతెగినతలయెవరిదీ? మనరాణిదే! అందరు ఆశ్చర్యపడ్డారు. దేశంకోసం, ప్రజలకోసం, కన్నబిడ్డకోసం తనప్రాణాల్ని అర్పించిన ఈవీరమాతని ఏమని పొగడగలం?

—Victor.